# బెట్టింగ్ జోరు.. యువత బేజారు..!

- వ్యసనంగా మారిన ఐపిఎల్ బెట్టింగ్
- ఈజీ మనీకోసం యువకులు ఆరాటం
- పందెంకోసం అప్పులు,బంగారం, బైకుల తాకట్టు



**హైదరాబాద్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** క్రికెట్ ప్రేమికులకు వినోదాన్ని అందించే ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) తోయువత పెడతోవ పడుతుంది. క్రికెట్ బెట్టింగులకు జేబులను గుల్ల చేసుకుంటున్నారు. ఈజీగా మనీ సంపాదనే ధ్యేయంగా బెట్టింగులకు అడుగులేస్తుంది. ఏటా మార్చి,ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే ఐపీఎల్‌తో ఎందరో యువకులు రోడ్డున పడి, ప్రాణాలు కోల్పోతున్నారు. క్రికెట్‌ను క్రీడలా చూడాల్సిన విద్యార్థులు యువత దీన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారు. మ్యాచ్ జరిగే సమయంలో యువత చేతిలో డబ్బు లేకపోతే తల్లిదండ్రులు ప్రేమతో ఇచ్చిని ద్విచక్రవాహనాలు,సెల్‌ఫోన్లు బంగారు గొలుసులు తాకట్టు పెట్టి బెట్టింగ్ కాస్తున్నారు. ఎన్నో ఆశలతో కొన్ని జట్లుపై బెట్టింగ్‌కు దిగుతూ యువత చేతులు కాల్చుకుంటుంది. కాగాఈవ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే సాగుతుండటంతో విషయం బయటకు పొక్కటం లేదు. ముఖ్యంగా ఈవ్యవహారాన్ని అడ్డుకుందామని పోలీసులు ప్రయత్నించినా.. చిన్నసాక్ష్యం కూడా దొరకడంలేదని చెప్పవచ్చు. వాట్సాప్‌లో షేరింగ్స్, ఆన్‌లైన్‌లో మనీట్రాన్స్‌ఫర్,టాస్ దగ్గర్నుంచి బాల్,రన్,వికెట్...ఇలా ఒక్కోదానికి ఒక్కోరేటు.ఇక సిక్సులు,ఫోర్లకు వేలల్లోనే..ఇదీ ఆన్‌లైన్ అడ్డాగా సాగుతున్న క్రికెట్ మాఫియా బెట్టింగ్ దందా.నేషనల్ ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచులు జరిగే సమయంలో జోరుగా బెటి ంగ్ చేసే ఈముఠాలు తాజాగా ఐపీఎల్ సీజన్‌లలో మరింత స్పీడు పెంచాయి.ఇప్పటికికే నగరం లో నాలుగు గ్యాంగ్స్‌ను అరెస్ట్ చేసిన పోలీసు లు...ఐపిఎల్‌పై గట్టినిఘా పెట్టారు.

**రేటింగ్స్ ఆధారంగా బెటి ్ంగ్..**

మ్యాచ్‌లో పాల్గొంటున్న జట్లకు రేటింగ్స్‌ను బలాబలాలను బుకీలు ఇస్తున్నారు. బలంగా ఉన్నజట్టుకు తక్కువ రేటింగ్,బలహీన జట్టుకు ఎక్కువ రేటింగ్ ఇస్తూ యువత జీవితాలతో ఆడకుంటున్నారు. ఉదాహారణకు బంగ్లాదేశ్,ఆస్ట్రేలియా జట్లు ఆడుతున్నప్పుడు బంగ్లాదేశ్‌జట్టుకు 150రేటింగ్, ఆస్ట్రేలియాకు కేవలం 40రేటింగ్‌స ఇస్తున్నారు. లక్షరూపాయలు ఆస్ట్రేలియా వైపు బెట్టింగ్ కాస్తారు. ఆస్ట్రేలియా గెలిస్తే రూ.40వేలు మాత్రమే వస్తాయి. ఓడిపోతే మాత్రం రూ.లక్షపోతుంది. ఇలా ఆయా జట్ల బలాబలా ఆధారంగా బుకీలు చలరేగిపోతున్నారు.

**వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే..**

బెట్టింగ్ దందా అంతా ఆన్‌లైన్‌లోనే సాగుతుంది. ఈవ్యవహారం ఇప్పుడు వాట్సాప్,హైక్, మేస్సెంజర్,టెలిగ్రామ్‌లను ఆధారంగా చేసుకుని నడుస్తుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందే ఆయా జట్ల బలాబలాలపై బుకీలు రేటింగ్స్‌ను ఇస్తారు. ఈరేటింగ్స్‌పై బెటింగ్ కాసేందుకు బుకీలకు సంబంధించిన ఏజెంట్లు యువతకు విషయాన్ని చేరవేస్తారు. దీంతో చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా.. అప్పు గానో..వస్తువుల తాకట్టుపెట్టో డబ్బును బెటి ంగ్‌లో పెడుతున్నారు. ఈవ్యవహారంమంతా ఆన్‌లైన్‌లోనే నడుస్తుంది. ముఖ్యంగా తేజ్(జీపే), ఫోన్‌పే, పేటిఎం తదితర యాప్‌ల నుంచి నగరదు ను ట్రాన్స్ ఫర్ చేస్తున్నారు.

**బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని ..రైలుకిందపడి ఆత్మహత్య**

క్రికెట్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పోగొట్టుకున్న ఓయువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుచిత్రలోని బిహెచ్‌ఈఎల్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న రాజ్వీర్ సింగ్ ఠాకూర్ (25) ప్రైవేటు ఉద్యోగి. తనకు వచ్చే జీతం మొత్తం తన సొంత అవసరాలకు వాడుకోవడంతో పాటు ఇతరుల వద్ద అప్పులు చేశాడు. ఆడబ్బును బెట్టింగ్‌లో పోగొట్టుకోవడంతోపాటు మద్యానికి బానిసైన చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం తెల్లవారు జామున 1:40 గంటలకు తన నివాసం నుంచి బైక్ మీద వచ్చి తనకు తానుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



హైదరాబాద్ వార్త

## జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయంలో సన్‌రైజర్స్ ఆటగాళ్లు



**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** వరుస ఓటములతో సతమతమవుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్లు జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. కోల్‌కత్తా నుంచి హైదరాబాద్ చేరుకున్న ప్లేయర్లు అభిషేక్ శర్మ, నితీశ్‌కుమార్‌రెడ్డి జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అధికారులు వీరికి ప్రత్యేక దర్శనం కల్పించి శేష వస్త్రంతో సత్కరించారు. అర్చకులు పూజల అనంతరం ఆశీర్వదించారు. జట్టు వరుస ఓటములతో ఇబ్బంది పడుతుండటంతో అమ్మవారి ఆశీర్వాదం కోసం ప్లేయర్లు ఆలయానికి వచ్చినట్లు తెలుస్తోంది.



మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని పూలతో శ్రద్ధాంజలి ఘటిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా డప్పు వాయిస్తున్న మందకృష్ణ మాదిగ,తదితరులు

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** నిరంతరం సమాజ హితానికి శ్రమించే ఆర్యవైశ్యులు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాన పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాత సూచించారు. గాజులరామారం ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గ సమావేశం స్థానిక సత్యగౌరి ఫంక్షన్‌హాలులో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరిరావులతో కలసి పాల్గొన్నారు. గాజులరామారం ఆర్యవైశ్యసంఘ నూతన అధ్యక్షులుగా సోమిసెట్టి పవన్‌కుమార్ గుప్తా, క్రియాశీలక అధ్యక్షులుగా మద్దిరాల శేఖర్‌గుప్తా, ప్రధానకార్యదర్శిగా దేవరశెట్టి జగదీశ్‌గుప్తా, కోశాధికారి, ఐటి మీడియా అధ్యక్షులుగా చేపూరి సంతోశ్‌గుప్తా, ఉపాధ్యక్షులుగా బచ్చు వంశీ గుప్తా, ప్రధానకార్యదర్శి2గా దొంతుల హర్షన్‌గుప్తా, క్రియాశీలక కార్యదర్శిగా ఆకుల ప్రభాకర్‌గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మాల్యాల లక్ష్మణ్‌గుప్తాల చేత ప్రమాణస్వీకారం చేయించారు.






## ఒకే కుంటుంబం నుంచి ఆరుగురు అదృశ్యం

**కంటోన్మెంట్,ఏ ప్రిల్ 5 ప్రభాతవార్త:** ఒకే కుటుంబానికి చెందిన 6 మంది అదృశ్యమైన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం న్యూ బోయిన్‌పల్లి ఏగుళ్ల సమీపంలో నివాసం ఉంటున్న మహేశ్,ఉమా దంపతులు, ముగ్గురు పిల్లలతో పాటు ఉంటున్నారు. అదే విధంగా ఉమా చెల్లెలికి వివాహం అయినప్పటికి వారి ఇంటి వద్దనే గత కొన్ని రోజుల నుండి ఉంటుంది. మహేశ్ బోయిన్‌పల్లిలోని జలమండలి విభాగంలో నీటి సప్లయ్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 2వ తేదీన మహేశ్, భార్య ఉమా, పిల్లలు రిషి,చైత్రా, శివానిలతో పాటు సంధ్యను కూడా వారితో తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. 6 మంది కుటుంబ సభ్యులు బయటకు వెళ్లినట్లు ఇంటి యజమాని సంధ్య సోదరుడు బిక్షపతికి చెప్పినట్లు తెలిపారు. ఒకే సారి 6 మంది ఇంటి వెళ్లిపోవడానికి గల కారణం ఏమిటని అనుమానంతో బిక్షపతి బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అదృశ్యమైన 6 మంది ఎక్కడికి వెళ్లి ఉండవచ్చని పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. సీసీ పుటేజీల ఆధారాలతో బోయిన్‌పల్లి నుంచి ఎంజీబీఎస్ బస్‌స్టేషన్‌కు ఆటోలో వెళ్లినట్లు గుర్తించారు. అక్కడి నుంచి విజయవాడకు వెళ్లినట్లు పోలీసులు సీసీ కెమరాల ఆధారాలతో తెలిపారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ శివశంకర్ దర్యాప్తు చేస్తున్నారు.

## కూకట్‌పల్లి క్రోమో బిల్డింగ్‌లో అగ్ని ప్రమాదం...

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బిజెపి కార్యాలయం సమీపంలో ఉన్నటువంటి క్రోమో బిల్డింగ్ పైన మూడవ అంతస్తు శ్రీరామ్ ఫైనాన్సులో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో ప్రమాదాన్ని అరికట్టడంతో పాటు పరిసర ప్రాంతాల వ్యాపార కేంద్రాలకు మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు.

## కార్వాన్‌లో రౌడీ షీటర్ వీరంగం

**-పాత కక్షల నేపథ్యంలో ఇరువర్గాలు దాడి**

**-దాడిలో తీవ్రంగా గాయపడిన రౌడీషీటర్ భరత్**

**-భయాందోళనకు గురైన స్థానికులు**

**మెహిదీపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** కార్వాన్ లో రౌడీ షీటర్ భరత్ వీరంగం సృష్టించాడు. కొందరు వ్యక్తులపై దాడికి పాల్పడడంతో దాడిలో రౌడీ షీటర్ భరత్ కు తీవ్ర గాయాలైనాయి. దీంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురి అయినారు. పాత కక్షలు నేపథ్యంలో రెండు గ్రూపుల మధ్య దాడి జరిగిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గుడిమల్కాపూర్ ఇన్ స్పెక్టర్ బైరి రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజేందర్ నగర్ హైదర్ గూడ కు చెందిన భరత్ అనే వ్యక్తికి, అత్తాపూర్ కు చెందిన దినేష్ కు పాత కక్షలు ఉన్నాయి. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి భరత్ తన స్నేహితులతో కలిసి మొగల్ కా నాలా మీదుగా కార్వాన్ పరాణపులకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో దినేష్ తన స్నేహితులతో మొగల్ కా నాలా వద్ద కంటపడగా రౌడీ షీటర్ భరత్ స్నేహితులు కలిసి దినేష్ అతని స్నేహితులపై దాడికి దిగారు. ఈ దాడిలో రౌడీ షీటర్ భరత్ ను దినేష్ రాయితో కొట్టడంతో తీవ్ర రక్త శ్రావమై భరత్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఇది గమనించిన స్థానికులు రౌడీ షీటర్ భరత్‌ను స్నేహితులను అత్తాపూర్ లో ని జాయ్ ఆసుపత్రికి తరలించారు. భరత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. రాజేందర్ నగర్ పోలీస్ స్టేషన్ లో భరత్ పై రౌడీ షీటర్‌గా కేసు నమోదై ఉన్నాడు. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న గుడిమల్కాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా దాడిలో పాల్గొన్న ఇరు వర్గాల యువకులు పరారీలో ఉన్నట్లు సమాచారం.

## ఘాన్సీబజార్‌లో అధ్వానంగా రహదారులు

**-తీవ్ర ఇబ్బందుల పాలవుతున్న ప్రజలు**



ఘాన్సీ బజార్ రోడ్డు దుస్థితి

**చార్మినార్,ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో రహదారులు చెడిపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.గత రెండు సంవత్సరాలు నుంచి గుంతలు మయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయాలని పలు మార్లు ప్రజలు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.గత్యంతరం లేక ప్రజలు గుంతలు మయంగా మారిన రోడ్లపై ప్రయాణం చేస్తున్నారు. ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలోని శ్రీ రాణి సతీ మందిరం,హైకోర్టుకు ఎదురుగా ఉన్న ఘాన్సీ బజార్ రహదారి,బాబ్రీ హల్వా రోడ్డు చెడి పోయి రెండు సంవత్సరాలు కావస్తున్న కనీసం రహదారులకు మరమ్మతులు చేయక పోవటం పట్ల ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ పరిధిలో ఎక్కువ శాతం పన్నులు ఘాన్సీ బజార్‌లో వసూళు అవుతాయి. ఘాన్సీ బజార్ డివిజన్‌లో వందలాది వస్త్రాల దుకాణాలు,బంగారు అభరణాలు విక్రయించే షాపులు ఉన్నాయి.వ్యాపారానికి ఎంతోగానో ప్రసిద్ది గాంచిన ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలో పలు చోట్ల రహదారులు గుంతలు మాయంగా మారాయి.ప్రతీ రోజు ప్రజలు రాష్ట్ర హైకోర్టుకు వస్తుంటారు.చిన్న పాటి వర్షానికే రహదారులు బురదమయంగా మారుతున్నాయి.జిహెచ్ఎంసి అధికారులు మాత్రం రహదారులకు మరమ్మతులు చేపట్టక పోవటంతో ప్రజలు నరక యాతనకు గురివుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఘాన్సీ బజార్‌లో చెడి పోయిన రహదారులకు మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నేడు నగరంలో వైన్ షాపులు బంద్

**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

శ్రీరామనవమి సందర్భంగా హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. శోభాయాత్ర నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు బంద్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, మిలిటరీ క్యాంటీన్లు, స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లకు ఈ నిబంధన వర్తిస్తుందని పేర్కొన్నారు.

## నేడు భాగ్యలక్ష్మీ అమ్మ వారి పల్లకి శోభాయాత్ర



**చార్మినార్,మార్చి 26 ప్రభాతవార్త :** చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో ఉగాది నవరాత్రి మహోత్స వాలను అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ శనివారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపారు.మార్చి నెల 30వ తేదీనప్రారంభమైన ఉగాది మహోత్సవాలు ఆదివారం వరకు కొనసాగనున్నాయని మందిరం ట్రస్టీ శశికళ వెల్లడించారు.నవమి సందర్భంగా ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారి పల్లకి శోభాయాత్ర అత్యంత వైభవంగా మందిరం నుంచి ప్రారంభం అవుతుందని,పాతనగరంలోని పలు ప్రాంతాలలో కొనసాగిన అనంతరం తిరిగి మందిరానికి శోభాయాత్ర చేరుకుంటుందని ఆమె తెలియజేశారు.

## రాములోరి కల్యాణానికి భాగ్యనగరం సిద్ధం

**-నేడు సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయమశాల వరకు శోభాయాత్ర**

**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** శ్రీ సీతారాముల కల్యాణానికి నగరం సిద్ధమైంది. భాగ్యనగరంలోని ఆలయాల న్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. రామాలయాలతో పాటు హను మాన్ ఆలయాలను కూడా సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాలన్నీ రకరకాల పువ్వులతో అలంకరించారు. దీంతో హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది. పాతబస్తీలోని సీతారాం బాగ్ ఆలయం అత్యంత ఫేమస్. ఈ ఆలయంలో సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరగనుంది. ఇక కల్యాణాన్ని వీక్షించేందుకు రామ భక్తులు భారీ సంఖ్యలో హాజరు కానున్నారు. సీతారాముల కల్యాణం ఆదివారం ఉదయమే జరగనుంది. ఇక మిగతా ఆలయాల నిర్వాహకులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్ కూడా తమ ప్రాంతాల్లో సీతారాముల కల్యాణం జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమాలను కూడా విస్తృతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సీతారాంబాగ్ టెంపుల్ నుంచి శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ శోభా యాత్రలో భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు. శోభాయాత్ర మంగళ్ హాట్, పురానాపూల్ గాంధీ విగ్రహం, జుమ్మేరాత్ బజార్, సిద్దంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి ఆంధ్రా బ్యాంక్ క్రాస్ రోడ్స్ మీదుగా హనుమాన్ వ్యాయమశాల గ్రౌండ్‌కు చేరుకోనుంది. ఈ శోభాయాత్రకు 20 వేల మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. డ్రోన్స్, సీసీటీవీ కెమెరాలతో శోభాయాత్రను పర్యవేక్షించనున్నారు.


శ్రీరస్తు శ్రీరామచంద్రాయనమః శుభమస్తు



శ్రీ అలర్మేల్‌మంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి,
శ్రీ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి
మరియు శ్రీ అభయాంజనేయస్వామి వార్ల దేవస్థాన సముదాయం.

శ్రీ అభయాంజనేయస్వామి 4వ వార్షిక మహోత్సవాలు
మరియు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము.

కొండాపూర్, పోలీస్ క్యాంప్ ప్రక్కన, కొత్తగూడ

స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ తదియ అనగా తేది.01.04.2025 మంగళవారం నుండి చైత్ర శుద్ధ నవమి అనగా 06.04.2025 ఆదివారం వరకు కొండాపూర్ లో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయస్వామి వారి మహోత్సవము మరియు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము జరుగును. కావున భక్తులు స్వామి వారికి జరిగే సేవలలో అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాద గోష్ఠి స్వీకరించి తరించగలరు.

తేది.06.04.2025 ఉ॥6.00 గంటలకు సుప్రభాతసేవ, మూర్తిబింబ ఆరాధన,
ఉ॥10.00 గంటలకు "శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవము",
మంగళశాసనం, వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు, అన్నదానం జరుగును.
సా॥6.00 గం॥లకు శ్రీ సీతారాముల వారి "పల్లకి ఊరేగింపు"



ముఖ్య అతిథిగా విచ్చేయుచున్న
గౌరవనీయులు, శేరిలింగంపల్లి
ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ గార్కి
మరియు అతిథులకు,
భక్తులకు స్వాగతం సుస్వాగతం.

## ట్రాఫిక్ ఎస్ఐపై వాహనదారుడు దౌర్జన్యం

**కంటోన్మెంట్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లిలోని పుల్లారెడ్డి బంగ్లా సమీపంలో విధులు నిర్వహిస్తున్న బోయిన్‌పల్లి ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ కాంత్‌పై షోయబ్ అనే వాహనదారుడు దాడియత్నం చేశారు. శనివారం వాహనాలను తనిఖీ జరుపుతున్న తరుణంలో షోయబ్ వాహనాన్ని కూడా ఆపారు. వాహనానికి ఫోకస్ లైట్లు ఉండడంతో ఎందుకు వేశామని ప్రశ్నించారు. దీంతో ఆగ్రహించిన షోయబ్ నా వాహనాన్నే ఆపుతారా అంటు పోలీసులపై దుర్భాషలాడుతూ దాడికి యత్నించాడు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**PUBLIC NOTICE**

General Public is hereby informed and notified that our client is intending to purchase the Property bearing All that part and parcel of Shed No.F-2 and the appurtenant/adjacent Land, admeasuring 1419 Sq. Yds. or equivalent to 1186.92 Sq. Mts. in Sy. No. 48 (Part), SEIE Kattedan, Rajendranagar Mandal, Rangareddy District., from its lawful owners M/S. MADHUSUDHAN TEXTILES represented by its partners **1.** Mr. Shivratan Palod @ Shivratan Palore, **2.** Mr. Pavan Kumar Palod @ Pavan Kumar Palore, 3(a). Mr. Santosh Devi, 3(b). Mr. Sharad Palod, 3(c). Mrs. Neha Palod @ Neha Palore for valuable Sale Consideration. Any person (s) having any right, title or interest in respect of the above properties shall intimate their objections within 7 days from the date of this publication, or otherwise the transaction may be completed at the option of our client. The objections, if any, received thereafter shall be deemed to have been waived.

**G. Jagadish & Akshat Sanghi**
**Advocates**
**Flat No.302, Vansh Towers,**
**3rd Floor, Mahesh Nagar Colony,**
**Chirag Ali Lane, Hyd - 500 001.**
**Cell No.: 09963 102934**
**e-mail: akshatsanghi@gmail.com**







## బిసిల 42 శాతం రిజర్వేషన్‌లను 9వ షెడ్యూల్లో చేర్చాలి


సదస్సులో పాల్గొన్న విల్సన్, చిరంజీవుల, జస్టిస్ ఈశ్వరయ్య తదితరులు

**సైఫాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్‌లను కేంద్ర ప్రభుత్వం చట్ట బద్దత కల్పించడానికి 9వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని తమిళనాడు ఎంపి విల్సన్ కోరారు. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే పాలసీలను, చట్టాలను కోర్టులు కొట్టివేయలేవని ఆయన స్పష్టం చేశారు. ఆల్ ఇండియా బిసి ఫెడరేషన్, ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'సామాజిక న్యాయానికి 42 శాతం బిసి రిజర్వేషన్లు దిక్సూచి' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. 1994 నుంచి తమిళనాడు రాష్ట్రంలో 69 శాతం రిజర్వేషన్‌లు కొనసాగుతున్నాయని, పెరియార్, అన్నాదురై, కరుణానిధి రోడ్లు మీదికు వచ్చి ఉద్యమాలు చేయడం వల్లనే రిజర్వేషన్ వచ్చాయని ఆయన వివరించారు. ఓబిసి కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య మాట్లాడుతూ చట్టం చేయకుండా వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు రిజర్వేషన్‌లు తీసుకువస్తే ఆయా కోర్టులు, సుప్రీంకోర్టు కొట్టివేశాయని, అందువల్ల 42 శాతం రిజర్వేషన్‌లను 9వ షెడ్యూల్డ్‌లో కే ంద్ర ప్రభుత్వం చేర్చాలని డిమాండ్ చేశారు. మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని బిసి సంఘాలు, నాయకులు, మేధావులు ఐక్యంగా ఉద్యమం చేసి, కే ంద్రంపై వత్తిడి చేసి 42 శాతం రిజర్వేషన్‌లు అమలుకు కృషి చేయాల ని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు బిసి మేధావుల ఫోరం ఛైర్మన్ టి.చిరంజీవులు అధ్యక్షత వహించగా సదస్సులో ప్రముఖ వైద్యులు పుంజాల వినయ్‌కుమార్, ఓబిసి లాయర్స్ జెఎసి ఛైర్మన్ రాజు, దేవరాజ్, చామకూర రాజు, కెవి గౌడ్, కొలా జనార్థన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వ హయాంలో రాజ్యాంగానికి భద్రత కరువు : సౌజన్య గౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సౌజన్య గౌడ్

**మెహిదీపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** బిజెపి ప్రభుత్వ హయాంలో రాజ్యాంగానికి భద్రత కరువైందని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సౌజన్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జియాగూడ డివిజన్ ఇన్ చార్జ్ వినోద్ చోగ్ లే ఆధ్వర్యంలో శనివారం జియాగూడ డివిజన్ లో జై బాబు..జై భీమ్..జై సమిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సౌజన్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఉస్మాన్ బిన్ లు ముఖ్య అతిథులుగా హాజరై ముందుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జియాగూడ డివిజన్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సమావేశంలో పాల్గొని మాట్లాడారు..భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. నేడు కేంద్రంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అన్ని విధాలుగా అపహాస్యం చేస్తుందని ఆరోపించారు. కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాబు..జై భీమ్..జై సమ్మిదాన్ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మామిడి మాధవి, సీనియర్ నాయకులు పి శ్రీనివాస్, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగారం వేణు గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు చంటిబాబు, లెజిస్లేటివ్ కన్వీనర్ రూప్ లాల్, జియాగూడ డివిజన్ అధ్యక్షులు పి దర్శన్, గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సంతోష్ గౌడ్, నాయకులు ప్రమీల, ఆనంద్ ముదిరాజ్, నవీన్ కుమార్, మహేష్ బాబు పాల్గొన్నారు.

## ఔత్సాహికులకు ఉచిత నటన శిక్షణా శిబిరం



శిక్షణాశిబిరం గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మామిడి హరికృష్ణ, కిషన్‌గౌడ్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ థియేటర్ అండ్ మీడియా రిపర్టరీ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు రమేష్ కిషన్‌గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 25 నుండి 45 రోజులపాటు ఔత్సాహికులకు నటనా శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నారు. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని రమేష్ కిషన్‌గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్‌లోని సాంస్కృతికశాఖ కార్యాలయంలో రిపర్టరీ నిర్వహిస్తున్న 24వ సీజన్ నట శిక్షణా శిబిరం గోడపత్రికను ఆవిష్కరించి ప్రసంగించారు. తెలంగాణ థియేటర్ అండ్ మీడియా రిపర్టరీ ఇప్పటి వరకు 23 సీజన్లలో ఎంతోమంది ఔత్సాహికులకు రంగస్థల రంగంలో శిక్షణా శిబిరాలు నిర్వహించి ఆయా విభాగాల్లో వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడంతోపాటు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడమే కాకుండా వేదికను అందించి ప్రదర్శనకు అవకాశం కల్పించి ప్రోత్సహించడం విశేషమన్నారు. ఈ 24వ సీజన్ సదావకాశాన్ని ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగపరుచుకొని స్వయం శక్తిగా ఎదగాలని హరికృష్ణ సూచించారు. శిక్షణ పొందగోరు అభ్యర్థులు ఏప్రిల్ 15లోగా దరఖాస్తులు చేసుకోవాలని, పూర్తి వివరాలకు సంస్థను సంప్రదించాలని సంస్థ అధ్యక్షుడు రమేష్ కిషన్‌గౌడ్ కోరారు.

## జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి


బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


బాలంరాయిలో జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పిఎస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు


బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు


వివేకానంద నగర్ కాలనీలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పీఏసీ ఛైర్మన్ ,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


బాబ్ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆరంఘర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి నివాళులర్పించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జీ కార్తీక్ రెడ్డి,కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్,జైరామ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు


బన్సీలాల్‌పేట డివిజన్‌లోని ఐడీహెచ్ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్











TS RERA No.: P02200007723
hmda
Member of CREDAI
PRIMARK'S
NORTHWAVE
@BAHADURPALLY
15 Mins From Bachupally
శ్రీ
రామ నవమి
శుభాకాంక్షలు
రామ బాటలో నడుద్దాం.. రామ నామాన్ని స్మరిద్దాం.
₹4899*/SFT
*T&C Apply
Scan For Location
2 & 3 BHK
Luxury Apartments
13.5
Acres
09
Floors
14
Blocks
1026
Units
02
Clubhouses
89519 81122




TS RERA No.: P02200003576
hmda
Member of CREDAI
PRIMARK'S
econest
Live In Nature's Glory
Ready For Interiors
READY
TO SHAPE A SPACE AS
DISTINCT AS YOU.
*T&C Apply
outlinemedia.in
Scan For Location
₹4999*/SFT
@GUNDLAPOCHAMPALLY
15 Mins To ORR Exit No. 6
05
Acres
05
Blocks
410
Units
G+10
Floors
20,000 Sft
Clubhouse
9059 285 286
15 YEARS OF CRAFTING FOREVER HOMES
PrimarK
www.primarkprojects.in
Corporate Office:
3rd Floor, Artham's Arcade, Above Vijaya Diagnostic Centre,
Raghavendra Colony, Kondapur, Hyderabad, Telangana-500084.
Email: sales@primarkprojects.in
Follow Us:
Scan For Website
వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

